**ఎన్నికల రికార్డు**
ఏడాది లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో రికార్డ్ స్థాయిలో 64.2 కోట్ల మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. జార్ఖండ్ రాష్ట్ర ఎన్నికల్లో తొలిసారి నామినేషన్లను ఆన్‌లైన్ పద్ధతిలో ఎన్నికల సంఘం స్వీకరించింది.

# పరిపాలన నిర్ణయాలు

**జల పర్యాటకం**
- నాగర్‌కర్నూలు జిల్లాలోని సోమశిల నుంచి ఏపీలోని శ్రీశైలం వరకు ఏడాది పొడవునా కృష్ణా నదిపై క్రూయిజ్‌షిప్‌లో పర్యాటకులు ప్రయాణించేందుకు వీలు కల్పించారు. కృష్ణా నదిలో నీళ్లు సమృద్ధిగా ఉండటంతో సోమ శిల నుంచి శ్రీశైలం వరకు కృష్ణా నదిపై క్రూయిజ్ షిప్‌లో పర్యాటకులు ప్రయాణించేందుకు వీలు కల్పించారు.

**రాష్ట్ర గీతం**
- తెలంగాణ రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణకు ప్రభుత్వం ఆమోదం తెలి పింది. 2.30 నిమిషాల నిడివితో ఒకటి, 13.30 నిమిషాల నిడివితో మరో పాట ఉంది. దీనికి ఎంఎం కీరవాణి సంగీతాన్ని సమకూర్చారు.

**మెట్రో అంచనాలు**
- రాష్ట్ర రాజధానిలో మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు పరిపాలన అనుమతులు జారీ



చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మెట్రో రెండో దశను రెండు భాగా లుగా చేపడుతారు. తొలి భాగంలో 76.4 కిలోమీటర్ల మార్గానికి రూ 24,269 కోట్ల వ్యయం అవుతుందని డీపీఆర్ అంచనా.

**సదర్**
- సదర్ ఉత్సవాలను రాష్ట్ర పండగగా చేపట్టా లని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. యువజన, పర్యాటకం, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను చేపడతారు.

**మిథనాల్ తయారీ ప్లాంట్**
- సింగరేణి సంస్థకు చెందిన థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా గాలిలోకి వెలువడే కార్బన్ డై ఆక్సైడ్ నుంచి మిథనాల్ తయారీ ప్లాంట్‌ను ప్రయోగాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ తరహా ప్రాజెక్ట్ దేశంలో మొదటిది. రోజుకు 500 కేజీల కార్బన్ డై ఆక్సైడ్ నుంచి 180 కిలోల మిథనాల్ ఉత్పత్తి సామర్థ్యంతో దీన్ని నిర్మిస్తున్నారు.

**దివ్యాంగులకు ఉపకరణాలు**
- రాష్ట్రంలో 40% వైకల్యం దాటిన దివ్యాం గులకు ఉపకరణాలు అందివ్వాలని దివ్యాం గుల కార్పొరేషన్ నిర్ణయించింది. బ్యాటరీ, మోటరైజ్డ్ వాహనాలు, ట్యాబ్‌లు, ల్యాప్ టాప్‌లు ఇవ్వనున్నారు.

**ఉద్యోగాలకు:** దివ్యాంగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక జాబ్ పోర్టల్‌ను సిద్ధం చేసింది. ఈ పోర్టల్‌లో వివ రాలు నమోదు చేసుకున్న దివ్యాంగులకు వారి అర్హతల ఆధారంగా ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు కల్పించనుంది. పోర్టల్ pwejobportal.telangana.gov.in

**హైడ్రా**
- హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పర్య వేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ (హైడ్రా)కు విస్తృతా ధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఈ మేరకు రాజ్‌భవన్ గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.


**పరిపాలన రోజు**
- ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే రోజును విమోచన దినోత్సవంగా నిర్వహిం చాలని ఇదే ఏడాది మార్చిలో కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**ప్రజావాణి కౌంటర్**
- గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుం బాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వా లని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిం చింది. అలాగే మంగళ, శుక్రవారాల్లో నిర్వ హించే ప్రజావాణిలో గల్ఫ్ బాధితులు, వారి కుటుంబాల కోసం ప్రత్యేకంగా ప్రవాసీ ప్రజావాణి కౌంటర్‌ను అందుబా టులోకి తేనున్నారు.

**ఎస్పీఈఈడీ**
- తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులు, కార్యక్రమాలను వేగ వంతం చేసేందుకు ప్రభుత్వం సరికొత్త ప్రణాళికను సిద్ధం చేసింది. స్మార్ట్ ప్రో యాక్టివ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలి వరీ పేరుతో ప్రత్యేక వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 19 ప్రాజెక్టులు, పను లను ముఖ్యమంత్రి స్వయంగా సమీక్షిస్తారు.

**థర్మల్ విద్యుత్ కేంద్రం**
- రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం 62.5 మెగావాట్ల సామర్థ్యం ఉన్న విద్యుత్ కేంద్రం స్థానంలోనే కొత్తది రానుంది.

**వాహన్**
- కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'వాహన్' వెబ్‌సైట్‌లోని డేటాబేస్‌తో అనుసంధానం కావాలని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ నిర్ణ యించింది. దీనివల్ల వాహన కొనుగోలుదా




రులకు ప్రయోజనం ఉంటుంది. వాహనాల రిజిస్ట్రేషన్లకు ఆర్టీవో కార్యాలయాలకు వెళ్లా ల్సిన అవసరం లేదు. కొనుగోలు డీలర్ వద్దే ఆ సేవలు అందుబాటులో ఉంటాయి.

**కులగణన**
- తెలంగాణలో నవంబర్ 6న కుల గణన ప్రారంభమైంది. సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ తదితర అంశాలను సేకరిస్తున్నారు. దేశంలో తొలి కులగణన చేపట్టిన రాష్ట్రం బీహార్.

**పద్మశ్రీ గ్రహీతలకు నగదు**
- పద్మశ్రీ పురస్కారాలకు ఎంపికయిన వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షల నగదు బహుమతి, ప్రతి నెలా రూ.25 వేల పింఛన్ ఇవ్వాలని నిర్ణయించింది.

## పర్యావరణ నిర్ణయాలు

**యూఎన్‌డీపీతో ఒప్పందం**
- రాష్ట్ర స్థాయిలో వనరుల సమీకరణతో జీవ వైవిధ్య కార్యాచరణ ప్రణాళిక అమల్లో తెలం గాణ తొలి రాష్ట్రంగా నిలిచింది. ఇందుకు యూఎన్‌డీపీతో ఒప్పందం కుదిరింది. కున్మింగ్-మాంట్రియల్ అంతర్జాతీయ జీవ వైవిధ్య ప్రణాళికకు అనుగుణంగా కార్యాచ రణను తెలంగాణలో చేపడతారు.

**ప్లాస్టిక్ నిషేధం**
- ఈ ఏడాది జూలై 1 నుంచి అమ్రాబాద్ పులుల రిజర్వ్‌లో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిం చారు. అలాగే యాదగిరిగుట్ట దేవాలయంలో సైతం ప్లాస్టిక్‌ను అనుమతించరు. భక్తులతో పాటు సిబ్బంది కూడా ప్లాస్టిక్‌ను వినియోగిం చరాదని ఉత్తర్వులు జారీ చేశారు.

## కేంద్ర ప్రాజెక్టులు

**ఉద్యాన పంటలపై**
- ప్రైవేట్ భాగస్వామ్యంతో సహజ, సేంద్రీయ ఉద్యాన పంటల పెంపకంపై రైతులకు శిక్షణ అందించేందుకు తెలంగాణలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసింది. ద్వైపాక్షిక సహ కారంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దీన్ని ఏర్పాటు చేయనున్నారు.

**గిరిజన విశ్వ విద్యాలయం**




- సమ్మక్క సారక్క కేంద్ర గిరిజన విశ్వవిద్యాల యానికి రాష్ట్ర ప్రభుత్వం ములుగులో 211.26 ఎకరాల భూమిని కేటాయిం చింది. రాష్ట్ర విభజన చట్టంలో భాగంగా కేంద్రం ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తుంది.


**రాడార్ స్టేషన్**
- దామగుండంలో వీఎల్ఎఫ్ రాడార్ స్టేష న్‌ను కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. భారత నౌకా దళానికి ఇది అత్యంత కీలకం. సముద్ర సంబంధ ప్రయోజనాలను కాపాడే లక్ష్యంతో ఇది నిర్మాణం అవుతుంది. వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం దామగుండం అటవీ ప్రాంతంలో ఈ స్టేషన్‌ను నిర్మించారు.

**స్మార్ట్ సిటీ మిషన్ గడువు పొడిగింపు**
- రాష్ట్రంలో స్మార్ట్ సిటీ మిషన్ పనులను 2025, మార్చి 31 వరకు పొడిగించారు. నిజానికి ఈ గడువు 2024 జూన్ 30 వరకు ఉంది. తెలంగాణ రాష్ట్రంలో వరం గల్, కరీంనగర్ జిల్లాలు స్మార్ట్ సిటీ మిష న్‌లో భాగంగా ఎంపికయ్యాయి.

**ఖగోళ పరిశోధన కేంద్రం**
- హైదరాబాద్‌లో ఖగోళ శాస్త్ర పరిశోధన కేంద్రం ఏర్పాటు కానుంది. ఇస్రో సమా చార, సాంకేతిక సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కేంద్రాన్ని హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూలో ఏర్పాటు చేయనుంది. తెలంగాణలో ఇదే తొలి ఖగోళ కేంద్రం కానుంది.

## మార్పులు-చేర్పులు

**యాదగిరిగుట్ట**
- ఇకపై అన్ని రికార్డుల్లో యాదాద్రికి బదులు యాదగిరిగుట్టగా వ్యవహారంలోకి తీసుకు రావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం తర హాలో యాదగిరిగుట్ట దేవాలయ బోర్డును ఏర్పాటు చేయనున్నారు.



**సచివాలయం**
- తెలంగాణ సచివాలయం భద్రతను తెలం గాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌కు అప్పగిం చారు. ఇప్పటి వరకు ఈ బాధ్యతను తెలం గాణ స్పెషల్ పోలీస్ నిర్వహిస్తుంది. 212 సిబ్బందిని కేటాయించారు. కమాండెంట్ దేవీదాస్ సచివాలయ ప్రధాన భద్రతాధి కారిగా నియమితులయ్యారు.

**ధరణి పోర్టల్ బాధ్యత**
- ధరణి పోర్టల్ బాధ్యతను నేషనల్ ఇన్ఫర్మా టిక్స్ సెంటర్‌కు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మూడు సంవత్సరాల పాటు ధరణిని ఎన్ఐసీ నిర్వహిస్తుంది.

**టీజీ ఆగ్రోస్**
- తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి సంస్థ పేరును తెలంగాణ వ్యవ సాయ పరిశ్రమల అభివృద్ధి సంస్థ అని మార్చారు. అలాగే టీఎస్ ఆర్టీసీని టీజీ ఆర్టీ సీగా, టీఎస్‌పీఎస్సీని టీజీపీఎస్సీగా మార్చారు.

**నంది అవార్డుల పేరు మార్పు**
- సినీ రంగానికి ఇచ్చే నంది అవార్డుల పేరును తెలంగాణలో ఇకనుంచి గద్దర్ పేరు మీదుగా ఇవ్వనున్నారు. ఇందుకు బి. నర్సింగరావు నేతృత్వంలో ఒక కమిటీని నియమించారు. వైస్ చైర్మన్‌గా వెంకట రమణా రెడ్డి వ్యవహరిస్తారు. సభ్యులుగా రాఘవేంద్రరావు, అందెశ్రీ, తమ్మారెడ్డి భర ద్వాజ, అల్లు అరవింద్ తనికెళ్ల భరణి, నారాయణ మూర్తి ఉన్నారు.

**ప్రగతి భవన్**
- ముఖ్యమంత్రి అధికారిక కార్యాలయం భవనం గతంలో ప్రగతి భవన్ పేరును జ్యోతిబా పూలే భవనంగా మార్చారు.

## రిజర్వేషన్

**గిరిజనులకు**
- తెలంగాణ నీటి పారుదల శాఖ పదోన్న తుల్లో గిరిజనులకు 10% రిజర్వేషన్ అమ లుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇప్పటి వరకు 6% రిజర్వేషన్‌ను అమలు చేస్తున్నారు.



**5% రిజర్వేషన్**
- రాష్ట్రంలోని దివ్యాంగులకు విద్యా సంస్థల్లో 5 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని దివ్యాంగుల సంక్షేమ శాఖ ప్రభుత్వ విభా గాలను నిర్దేశించింది. ఇంతవరకు 3% ఉంది. వయో పరిమితిలో ఐదు సంవత్స రాల సడలింపు ఉంటుంది.

**బీసీ రిజర్వేషన్లు**
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిష న్‌ను ఏర్పాటు చేసింది. దీనికి చైర్మన్‌గా విశ్రాంత ఐఏఎస్ అధికారి బూసాని వెంక టేశ్వరరావును నియమించింది. కార్యదర్శిగా బీసీ గురుకుల సొసైటీ కార్య దర్శి సైదులు వ్యవహరిస్తారు.

## మహిళా సాధికారత

**సౌరశక్తి**
- రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక స్వావలంబన సాధించే దుకు వారికి సౌర విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణ యించింది. ఒక్కో స్వయం సహాయక సంఘానికి ఒక మెగావాట్ చొప్పున మొత్తం 4000 ప్లాంట్లను కేటాయిస్తారు.



**ఈఈఎస్ఎల్ ఒప్పందం**
- కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎనర్జీ ఎఫిషి యన్సీ సర్వీసెస్ లిమిటెడ్ తెలంగాణకు చెందిన మహిళ పద్మతో ఒప్పందం కుదు ర్చుకున్నారు. స్వయం సహాయక బృందం నాయకురాలు, 100 మంది మహిళలతో హైదరాబాద్‌లో విద్యుద్దీపాల వ్యవస్థను నిర్వహిస్తున్నారు. విద్యుత్ ఆదా చేసే సాధ నాల వినియోగంపై అవగాహన పెంపొం దించడం ఈ ఒప్పంద లక్ష్యం.

**క్యాంటీన్లు**
- మహిళ సహాయక సంఘాల ఆధ్వర్యంలో 200కు పైగా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారం భించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సచివాలయం, అన్ని శాఖాధిపతుల కార్యా లయాలు, కలెక్టరేట్లు, జిల్లా సబ్ రిజిస్ట్రార్, రవాణా ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రులు, పర్యాటక ప్రాంతాల్లో వీటిని ప్రారంభించారు.

## విద్యా రంగం

**యంగ్ ఇండియా పోలీస్ స్కూల్**
- పోలీస్ సిబ్బంది పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీస్ రెసిడెన్షియల్ స్కూల్‌ను రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో శంకుస్థా పన చేశారు. ప్రపంచ స్థాయి మౌలిక సదు పాయాలు కల్పిస్తారు.

**మహిళా వర్సిటీ**
- తెలంగాణలో తొలి మహిళా విశ్వ విద్యాల యానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టను న్నారు. ఈ విశ్వవిద్యాలయం హైదరాబా ద్‌లోని కోఠిలో ఉంది.

**తెలుగు విశ్వవిద్యాలయం**
- హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాల యానికి ప్రసిద్ధ కవి, పరిశోధకుడు, ఉద్య మకారుడు, పత్రిక సంపాదకుడు సుర వరం ప్రతాపరెడ్డి పేరును పెట్టనున్నారు.

**నైపుణ్య విశ్వవిద్యాలయం**
- యంగ్ ఇండియా నైపుణ్యాభివృద్ధి విశ్వవి ద్యాలయానికి ఆగస్ట్ 1న రాష్ట్ర ప్రభుత్వం శంకుస్థాపన చేసింది. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం సమీపంలోని మీర్ ఖాన్ పేట సమీపంలోని బేగరికంచెలో దీన్ని నిర్మించనున్నారు.
- దీనికి ఆనంద్ మహీంద్ర చైర్మన్‌గా వ్యవ హరిస్తారు. అలాగే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. వీటిని నాలుగో మహానగరంలో నిర్మించను న్నారు. దీనికి 13,972 ఎకరాలు కేటాయించారు.

**ఐటీఐల్లో నైపుణ్య కోర్సులు**
- నైపుణ్య పెంపు కోసం 65 ఐటీఐలను, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా మార్చను న్నారు. ఇందుకు రూ.2324 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.

**టెట్ పరీక్ష**
- ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ఏటా రెండు సార్లు నిర్వహించాలని విద్యా శాఖ జీవో జారీ చేసింది. జూన్, డిసెంబర్ నెలల్లో ఈ పరీక్షలను నిర్వహిస్తారు.